జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 7-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 65 పేజీలు: 8 వెల: రూ.7



# చీకట్లో గొట్టాబ్యారేజి

**హిరమండలం, జులై 6 (వార్త):** గొట్టాబ్యారేజి అంధకారమైంది. ఈ బ్యారేజీ వంతెన పై నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. గొట్టాబ్యారేజి నిర్వహణ నిధులు గత ప్రభుత్వం కేటాయించకపోవడంతో సంబంధిత అధికారులు భారంగా మారింది. కేవలం రెండు మూడు విద్యుత్ దీపాలు మాత్రమే వెలుగుతున్నాయి. చీకటిగా ఉండడంతో బ్యారేజీపై మందుబాబులు చిందులేస్తున్నారు. ఇటీవల గొట్టాబ్యారేజి అనుసంధానమైన ఎడమ ప్రధాన కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసే క్రమంలో గొట్టాబ్యారేజీపై విద్యుత్ దీపాలు వెలగడం లేదని స్థానికులు కొందరు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి తక్షణమే విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేస్తారా, లేదంటే తన సొంత నిధులతో వేయించాలా అని సంబంధిత అధికారులకు ప్రశ్నించారు. మరుసటి రోజునే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ ఆదేశాలను సంబంధిత అధికారులు బేఖాతరు చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.




# ఇసుక మెట్రిక్ టన్ను.. రూ.340

* స్టాక్ పాయింట్లు స్వాధీనం చేసుకోండి
* ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు వరకు ఇసుక అమ్మకాలు
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* జిల్లా స్థాయి ఇసుక కమిటీతో సమీక్ష

**శ్రీకాకుళం,జులై 6 (వార్త):** జిల్లాలో గల ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఉన్న ఇసుకను లెక్కించి స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ భూగర్భ గనుల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీతో జేసీ నవీన్‌తో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక డిపోలో ఉన్న ఇసుక అమ్మకం రేటు అంగూరు, టెక్కలి స్టాక్ పాయింట్‌లో మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.340లుగా కమిటీ నిర్ణయించింది. తహసీల్దార్ నుండి విఆర్ఓ, భూగర్భ గనుల శాఖ నుండి టెక్నికల్ అసిస్టెంట్, పోలీసు శాఖ నుండి పోలీస్ కానిస్టేబుల్‌లు స్టాక్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తారన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్టాక్ పాయింట్ నుండి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాయింట్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్కడ ఇంటర్ నెట్ ఏర్పాటు చేయాలన్నారు. పేమెంట్ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇసుక తీసుకున్న వినియోగదారులకు రశీదు ఇవ్వాలని చెప్పారు. టెక్కలి పాయింట్ వద్ద 8 వేల మెట్రిక్ టన్నులు, అంగూరు పాయింట్ వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల ఇసుక ఉందన్నారు. మొదట ప్రాధాన్యత ట్రాక్టర్ కు ఇసుక లోడు చేయించవలసి ఉందని, ఆరు టైర్ల లారీలు తర్వాత మాత్రమే లోడింగ్ అనుమతించాలన్నారు. రోజు ముందుగా గృహ నిర్మాణాలకు, తర్వాత బిల్డర్‌లకు ఇసుక సరఫరా చేస్తామన్నారు. బూర్జ మండలం నారాయణపురం అనకట్ట వద్ద డీ సిల్టేషన్ కోసం ఇరిగేషన్ జెఈ తనిఖీ చేసి పర్యావరణ, మైనింగ్ ప్లాన్ లు తయారు చేసి సీటీఈ, సీటీవోలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లాలో డీ సిల్టేషన్ పాయింట్ లభ్యతను పరిశీలించాలని తెలిపారు. ట్రోల్ ఫ్రీ నంబర్ పెట్టి అక్కడ ఒకరిని ఉంచి వారికి అవగాహన కల్పించాలని మైన్స్ డిడిని ఆదేశించారు. పాయింట్ల వద్ద ఎపిఇపిడిఎల్ వారితో మాట్లాడి విద్యుత్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్ నాయక్, శ్రీకాకుళం ఆర్డీఓ సిహెచ్ రంగయ్య, సెబ్ అదనపు ఎస్పీ గంగాధరం, భూగర్భ శాఖ ఉప సంచాలకులు ఎస్.కె.వి. సత్యనారాయణ, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ జిజె బెన్హర్, భూగర్భ శాఖ ఎడి డి. ఫణి భూషణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

* మోసానికి గురైతే 1930కి సమాచారమివ్వండి
* వ్యక్తిగత వివరాలకు పోలీసులు ఫోన్ చేయరు
* ఎస్పీ జీఆర్ రాధిక




**శ్రీకాకుళం క్రైం, జులై6(వార్త):** సైబర్ నేరగాళ్లతో జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జీఆర్ రాధిక కోరారు. ఇటీవల కాలంగా సైబర్ నేరగాళ్లు కాల్ చేసి తాను పోలీసు అధికారిగా, సీబీఐ అధికారిగా, కస్టమ్స్ అధికారిగా పరిచయం చేసుకుని మీ పేరు మీద కొరియర్ వచ్చిందని అందులో అక్రమ ఆయుధాలు, మాదకద్రవ్యాలు ఉన్నాయని దానికి కారణంగా మీ మీద ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశామని చెప్పి మిమ్మల్ని స్కైప్ ద్వారా వీడియో కాల్ కాన్‌కాస్ట్ అవ్వమని చెప్తారన్నారు. కనెక్ట్ అయిన తర్వాత సైబర్ నేరగాళ్లు పోలీస్ యూనిఫాంలోనే ఉంటూ మీ మీద కేసు లేకుండా చెయ్యాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలంటూ బెదిరిస్తూ కనీసం మిమ్మల్ని వేరే వాళ్లతో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వరన్నారు. ప్రస్తుత రోజుల్లో ఈ రకమైన నేరాలు ఎక్కువగా జరుగుతున్నందున ఎవరూ పై విధమైన కాల్స్‌కి స్పందించవద్దన్నారు. ఈ విషయంలో అనుమానాస్పదంగా అనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీ వ్యక్తిగత సమాచారం కోసం పోలీసులు ఎప్పుడు ఫోన్స్ చేయరని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే 1930కి కాల్ చేయాలని, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌కు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు.

# వైసీపీ నేత కారు దగ్ధం



**రణస్థలం, జులై 6 (వార్త):** మండలంలోని నారువ గ్రామంలో వైసీపీ నేత ఆళ్ల అసిరయ్య కారును గుర్తుతెలి యని వ్యక్తులు శుక్రవారం రాత్రి దగ్ధం చేశారు. కూటమి నేతలే ఈ దుర్ఘటనకు పాల్పడివుంటారని వైసీపీ నాయకులు భావిస్తున్నారు. అసిరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, మాజీ మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ నారువ వెళ్లి దగ్ధమైన కారును పరిశీలించి, అసిరయ్యను పరామర్శించారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నేతల ఇళ్లపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అధికారం ఇచ్చింది ఇందుకోసమేనా అని ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు మిమ్మల్ని గెలిపించింది హామీలు అమలు చేయడానికే కాని దాడులు చేయడానికి కాదని కిరణ్ అన్నారు. దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం






## జర్నలిస్ట్ శివ మృతికి సంతాపం

టెక్కలి, జులై 6 (వార్త): టెక్కలి మండల విశాలాంధ్ర దినపత్రిక జర్నలిస్ట్ గనియ శివకుమార్ మృతికి టెక్కలి ప్రెస్ క్లబ్ ఘన నివాళులర్పించారు. శనివారం స్థానిక విశ్వ జ్యోతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే వామపక్ష భావాలతో పాత్రికేయుడిగా రాణిస్తున్న శివకుమార్ మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూన సుధాకర్, మార్పు పద్మలోచనతోపాటు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, ఇతర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు

# అచ్చెన్నాయుడు రుణం తీర్చుకోలేం

### * నర్సింగపల్లి రైతులు * బాబాయ్ అబ్బాయిలకు క్షీరాభిషేకం



**టెక్కలి, జులై 6 (వార్త):** రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రుణం తీర్చుకోలేమని నర్సింగపల్లి రైతులు అన్నారు. మదన గోపాల సాగరం ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం వల్ల నర్సింగపల్లి ప్రాంత రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు అన్నారు. శనివారం లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టును టీడీపీ నాయకులు, రైతులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బగాది శేషగిరిరావు మాట్లాడుతూ రైతన్నలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండాలని ఆకాంక్షతో తెలుగుదేశం పార్టీ హాయంలో టెక్కలి నియోజకవర్గం మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకం ప్రారంభించి రైతన్నలకు అండగా కింజరాపు అచ్చెన్నాయుడు నిలిచారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో వైకాపా నాయకులు అండదండలతో ఈ ఎత్తిపోతల పథకాల ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలించి అమ్ముకున్నారని విమర్శించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పని చేయక సాగునీరు అంద రైతన్నల తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాబాయ్ అబ్బాయిల చొరవతో 31.20 లక్షల రూపాయలతో మదన గోపాల సాగరం ఎత్తిపోతల పథకం ట్రాన్ఫార్మర్లు రిపేరు చేసి తిరిగి ప్రారంభిస్తునందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్ర మంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, టెక్కలి మండల రైతు కమిటీ అధ్యక్షులు పోలాకి షణ్ముఖ రావు, గండేటి భీమారావు, గుజ్జురు సత్యనారాయణ, దారపు పాపారావు, బొంగి దాసు, రాజు, దారపు పాపారావు, దారపు లక్ష్మి నారాయణ, రట్టి కామరాజు, దారపు రాము, సింగుపురం షణ్ముఖ్ రావు, వజ్జిల గోవింద్, కోసింటి శ్రీను, మాన్యల శరత్, బెహర పోలయ్య, సార మిన్నరావు, నర్సింగపల్లి, గూడెం, మొఖాలింగాపురం పంచాయతీ రైతులు పాల్గొన్నారు.

### ఎత్తిపోతల మరమ్మతులకు నిధులు

**శ్రీకాకుళం టౌన్:** శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు, కాలువల మరమ్మతుల కొరకు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెనాయుడు 80లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే గొండు శంకర్ వెల్లడించారు. నియోజకవర్గంలో శివారు భూముల రైతాంగానికి సైతం ఖరీఫ్‌కు నీరందించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, ఇందులో భాగంగా పలు ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉందని, అదేవిధంగా పలు చోట్ల కాలువలు బాగుచేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖమంత్రి అచ్చెనాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి 80లక్షల రూపాయలు మంజూరు చేసారని వివరించారు. రైతాంగం సమస్యలను దృష్టిలో పెట్టుకుని తన అభ్యర్ధన మేరకు తక్షణమే స్పందించి నిధులు మంజూరు మంత్రి అచ్చెనాయుడుకు గొండు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

### తొగిరి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు 8.35 లక్షలు

**సారవకోట/జలుమూరు:** సారవకోట మండలం తొగిరి గ్రామంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి మూలపడిన తొగిరి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు 8.35 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారని అధికార పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ ధర్మానతేజ కుమార్ తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.



## హెల్మెట్ ధారణ తప్పనిసరి

**టెక్కలి, జులై6 (వార్త):** ద్విచక్ర వాహనము నడిపేటప్పుడు వాహన దారుడితో పాటు వెనుక కూర్చునేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి తేజ చక్రవర్తి మల్ల అన్నారు. శనివారం స్థానిక కోర్టు భవనాల సముదాయంలో హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలు ప్రమాదాలకు గురైనపుడు తలకు తీవ్ర గాయమై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అదే హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ సదస్సులో టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్లు ఎం.రూపవతి, పి. వెంకటరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాలయానికి పూర్వ విద్యార్థుల దాతృత్వం



**మందస, జులై 6 (వార్త):** చదువుకున్న విద్యాలయం బాగు చేయడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న తాము చదువుకున్న బడిని చూసి, చలించిపోయిన ఆ విద్యార్థుల ఏకంగా రూ.లక్షను తమ వంతు విరాళంగా అందజేశారు. 1989-90 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాల పున:నిర్మాణానికి లక్ష రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు. వసంతరావు, గౌరీశంకర్ పట్నాయిక్, బాబూరావు, కృష్ణారావు, సోమనాథ్‌లు ఈ చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి, ఉపాధ్యాయులు శిస్టు సోమనాథ్, సురేశ్‌చంద్రపండా, రామచంద్రపాణిగ్రాహి, శానాపతి కిషోర్‌కుమార్, ప్రసాద్, నల్ల నీలకంఠం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించండి




**గార, జులై 6 (వార్త):** కళింగ పట్నం గ్రామ సచివాలయంలో సర్పంచ్ తమ్మిన మౌనికారాణి అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. గ్రామస్థులకు మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఒపీటీసీ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి, ప్రసాద మాస్టారు, మందుల అన్నాజీరావు, తమ్మిన రాజు, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సెక్రెటరీ కిషోర్ కుమార్, రాజేశ్వరి, వీఆర్ఓ, వీఆర్ఏలు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటరమణ, గ్రార మండల సభ్యులు ముంజేటి బాబు, సాయిరాం, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చీడిపూడిలో కాలువల నిర్మాణం

**సారవకోట/జలుమురు, జులై6(వార్త):** సారవకోట మండలం చీడిపూడి గ్రామంలో చురుగ్గా మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని టీడీపీ సీనియర్ నేత జనార్దన్ తెలిపారు. శనివారం చేపట్టిన ఈ పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో రహదారుల పైకి మురుగునీరు వస్తుండడంతో కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

## గురుకులంలో మిగులు సీట్లు భర్తీ

**మందస, జులై 6 (వార్త):** మందస మండలంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం (బాలికలు), 2024-25 విద్యా సంవత్సరమునకు గానూ 5వ తరగతి, ఇంటర్మీడియట్(ఎంపీసీ) మొదటి సంవత్సరములో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నట్లు గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ .లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఎస్సీ కేటగిరిలో 47 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ ఎస్సీ కేటగిరిలో 9, ఓసీ కేటగిరిలో 1 సీట్లు భర్తీ చేయుటకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. సీటు కావాల్సిన వారు ఈనెల 8న ఉదయం 11 గంటలకు డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

## వీవోలు ఆడిట్ రిటర్న్‌లు పూర్తి చేయాలి

**ఆమదాలవలస, జులై6 (వార్త):** గ్రామ సంఘాలన్నీ సకాలంలో ఆడిట్ రిటర్న్లు పూర్తి చేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన వి.వో.ఏ.ల రివ్యూ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం లెక్కలను ముగించి, చార్టర్డ్ అకౌంటెంట్ వారితో ఆడిట్ చేయించిన పిమ్మట గ్రామ సంఘాలలో నోటీసులు ఇచ్చి, మహాజనసభలు పూర్తి చేసి డీ.సీ.ఓ. ఆఫీసుకు రిటర్న్లు ఇచ్చి అకనాలజీమెంట్ తీసుకోవాలని సూచించారు. గ్రామ సంఘాల ద్వారా తీసుకున్న సి.ఐ.ఎఫ్. శ్రీనిధి, ఉన్నతీ రుణాలను శత శాతం రీపేమెంట్ చేయాలని కోరారు. సిబ్బంది అందరూ ప్రోజెక్టు ప్రాధాన్యతా అంశాలపై శ్రద్ధ వహించి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేటట్లు గ్రామాల్లో సిబ్బంది పని చేయాలని ఏ.పి.ఎం. పైడి కూర్మా రావు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తోపాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, అందరు వి.వో.ఏ.లు పాల్గొన్నారు.



# బాధితులకు న్యాయం చేస్తాం

### * రెండు రోజుల్లో బాండ్ల రూపంలో పరిహారం అందిస్తాం
### * త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు * ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం టౌన్, జులై6 (వార్త):** శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విస్తరణలో భూమి కోల్పోతున్న వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రెండురోజుల్లో వారితో సమావేశం నిర్వహించి బాండ్ల రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులపై స్థానిక శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో సుడా, నగర కార్పొరేషన్, ఆర్అండ్‌బి అధికారులతో ఎమ్మెల్యే శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు విస్తరణకు 20 సంవత్సరాల క్రితం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా లేకపోవడంతో కొత్తగా మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. విస్తరణలో స్థలం కోల్పోతున్న సుడా, మున్సిపల్ పరిధిలో బాధితులతో పాటు గ్రామీణ ప్రాంతం వారికి కూడా ఆర్ అండ్ బి శాఖ ద్వారానే నష్టపరిహారం చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామని చెప్పారు. టీడీఆర్ బాండ్ల రూపంలో నష్ట పరిహారం చెల్లించనున్నామని ఇందుకు సంబంధించి అవగాహన కల్పించేందుకు బాధితులతో రెండు మూడు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

నగర పాలక సంస్థ కమిషనర్ ఓబు లేసు మాట్లాడుతూ ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు విస్తరణ పనులకు నూతన మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారానే సుడా, మున్సిపల్, అర్బన్, రూరల్ ప్రాంత బాదితులకు బాండ్ల రూపంలో నష్ట పరిహారం చెల్లించే విధంగా ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. వీలైనంత త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుడా, నగరపాలక సంస్థ, ఆర్అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించండి

**సారవకోట/జలుమూరు, జులై 6 (వార్త):** శ్రీకాకుళం జిల్లా పరిధిలోగల అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ గిరిజనులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని, తక్షణం పరిష్కారం చూపి ఆదుకోవాలని గిరిజన ఐక్యవేదిక సంఘ నాయకుడు చౌదరి లక్ష్మీనారాయణ, తదితరులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. చాలా గ్రామాల్లో నేటికీ రహదారులు పాఠశాల లేవని, నిరుద్యోగ యువత వేల సంఖ్యలో ఉన్నారని, గిరిజన కమిటీలో గిరిజనులకు మాత్రమే నియమించాలని కోరారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆవును ఢీకొన్న రైలు

**టెక్కలి, జులై 6 (వార్త):** గుణుపూర్ నుంచి రూర్కెలాకు ట్రైన్ వెళుతుండగా శనివారం టెక్కలి వద్ద ట్రాక్‌పై ఆవు అడ్డంగా నిలబడింది. దీన్ని గమనించిన డ్రైవరు నెమ్మది చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆవును రైలు ఢీకొనడంతో రైల్వేసిబ్బంది వచ్చి ఆవును ట్రాక్ నుంచి తప్పించారు. దీంతో టెక్కలిలో గేటు పడడంతో గంటకుపైగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.





## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు

**ఆమదాలవలస, జులై 6 (వార్త):** రైతులు తమ పొలాలలో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వలన రైతులకు మేలు జరుగుతుందని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండల కార్యాలయంలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు పురాతన పద్ధతిలో పశువుల పేడ, కుళ్ళిన పెంట గత్తము, వర్మీ కంపోస్ట్ తదితర సాంప్రదాయ ఎరువలను ఉపయోగిస్తూ, పంటలను పండిస్తే ప్రజా ఆరోగ్యానికి మేలు జరుగుతోందని సూచించారు. అధిక మోతాదులో కలుపు, కీటక నాసిని మందులు ఉపయోగించడం వల్ల భూమి సారం పోయి చౌడుబారి పంటలకు ఉపయోగపడకుండా పోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని మహిళా రైతులకు అవగాహన కల్పించారు. మహిళా రైతులంతా గ్రామాలలో అవగాహన కల్పించి పెరటి తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రామప్పడుతో పాటు మండల సమాఖ్య లీడర్లు, సంబంధిత సిబ్బంది, రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ప్రతినిధులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ సర్టిఫికెట్లు పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, జులై 6 (వార్త):** శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో బీజేపి నాయకురాలు శవ్వాన ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో ఎం.ఎస్.ఎం.ఇ సర్టిఫికెట్లను శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్రకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**హిరమండలం, జూలై 6(వార్త):** మండల కేంద్రంలోని జగన్నాథ స్వామి రథయాత్రకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రభాకర్, ఆలయ అర్చకులు సురేష్ పాఢి, శ్రీనివాస్ పాఢిలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావును శనివారం కోరారు. ఈనెల 7 నుంచి 15 వరకూ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## పౌష్టికాహార కేంద్రాలుగా.. అంగన్‌వాడీ కేంద్రాలు



**హిరమండలం, జూలై 6(వార్త):** అంగన్‌వాడీ కేంద్రాలు పౌష్టికాహార కేంద్రాలని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు అన్నారు. శనివారం నౌగూడ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్ర భవనానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకుడు దంత తేజేశ్వరరావు ఉన్నారు.

## రుణాలను సకాలంలో చెల్లించాలి

**హిరమండలం, జూలై 6 (వార్త):** బ్యాంక్‌ల వద్ద నుంచి పొందిన రుణాలను సకాలంలో మహిళా సంఘాలు తక్షణమే చెల్లించాలని డిపిఎం కె.మోహనరావు సూచించారు. శనివారం మండల వెలుగు కేంద్రంలో మహిళా సంఘాలతో సమావేశం ఏపిఎం వి.శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాల సమావేశాలు తరచూ నిర్వహిస్తుండాలన్నారు. పనితీరు, ఆదాయ, వ్యయాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏసి మనోరత్నం, ఏపిఎం సుశీల పాల్గొన్నారు.

# ర్యాబీస్‌కు చికిత్స లేదు.. నివారణే మార్గం

### * లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు డా.బొడ్డేపల్లి సురేష్



**శ్రీకాకుళం టౌన్, జులై6 (వార్త):** ర్యాబీస్‌కు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు డా.బొడ్డేపల్లి సురేష్ అన్నారు. శనివారం నగరంలోని 80 అడుగుల రోడ్డు వద్ద లైన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ర్యాబిస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కరిచినా, లాలాజలం తాకినా, గోళ్లతో రక్కినా, వ్యాధిలక్షణాలతో సంబంధం లేకున్నా, వాక్సిన్ తీసుకోవాలని, అశ్రద్ధ చేయకూడదన్నారు. సెక్రటరీ డా.పైడి.సింధూర మాట్లాడుతూ ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి అని తెలిపారు. జంతువు యొక్క లాలాజలం ద్వారా, కరిచిన వైరస్ శరీరంలో ప్రవేశించి, నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుందని వెంటనే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ పొన్నాడ రవి కుమార్, పూర్వపు సెక్రటరీ టెక్కం గోపి, శ్రీకాకుళం వెటర్నిటీ అధికారి డాక్టర్ బి.యోగీశ్వరరావు, ఉపాధ్యక్షుడు డి.విష్ణుమూర్తి, సభ్యులు డి.తిరుమలరావు, గుత్తు చిన్నారావు, లాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాధుల పట్ల అవగాహన అవసరం

జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకుని, పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. శనివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవులు, జంతువులపై జూనోటిక్ వ్యాధుల ప్రభావం గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతీ యేటా జూనోసిస్ డేను నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యాధులు సంక్రమించకుండా పెంపుడు జంతువులకు టీకాలు వేయడం జరుగుతోందని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ పెంపుడు జంతువుల సంరక్షణపై దృష్టి సారించి క్రమం తప్పకుండ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జె డి, ఏ డి, ఇతర అధికారులు, వైద్యులు, జంతు ప్రేమికులు, టీడీపీ నాయకులు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు టీకాలు

**మందస, జులై 6 (వార్త):** మందస, హరిపురం పశు వైద్యాశాలలో పశువైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమ భారతి ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు జంతువులకు (కుక్కలకు) ఏంటిరాబిస్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, ఈ వ్యాధుల నివారణకు ప్రజలు వీటిపట్ల అవగాహన పెంచుకొని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. వీటి నివారణ పట్ల చైతన్యవంతులను చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా జులై 6వ తేదీన ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 64 పెంపుడు జంతువులకు ఏంటిరాబిస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఎన్.ధర్మేంద్ర, సీహెచ్ ప్రసన్న, బాలకృష్ణ, సంతోషి, శ్రీను, కళ్యాణ్ కుమార్, నిత్యానంద్, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, నేతాజీ, ఇంతియాజ్, ఉమా, మురళి, కూర్మారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పలాసలో వరల్డ్ జూనోసెస్ డే

**పలాస, జులై 6 (వార్త):** వరల్డ్ జూనోసెస్ డే సందర్భంగా పలాస ఏరియా పశు వైద్యశాల ప్రాంగణంలో ఉచిత యాంటీరేబిస్ టీకా శిబిరాన్ని నిర్వహించారు. పెంపుడు కుక్కలన్నింటికీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ మాజీ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ కుక్క కరిచినా, గోళ్ళతో రక్కినా అశ్రద్ధ చెయ్యకుండా వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పలాస ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకుడు చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో డాక్టర్ మధుబాబు, డాక్టర్ భానుమతి, డాక్టర్ శ్రీదేవి, పారాస్టాఫ్ ఎల్ఎస్ఎ కళ్యాణ్ పెంపుడు జంతువులకు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్, పలాస ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గాలి కృష్ణారావు, స్థానిక కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు

**హిరమండలం, జులై 6 (వార్త):** కౌలు రైతులందరికీ గుర్తించి వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందజేస్తుందని మండల వ్యవసాయాధికారి బి.సంధ్య తెలిపారు. శనివారం హిరమండలం రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 13 వరకు సమావేశాలు నిర్వహించి కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులను అందజేయటం జరుగుతుందన్నారు. ఇందుకు భూ యజమాని ఏ రైతుకు కౌలుకు ఇస్తారో సంబంధిత భూ యజమానికి రెండున్నర ఎకరాల భూమి ఉండాలని, కౌలు రైతు ఎకరా భూమి కౌలుకు తీసుకోవాలన్నారు. రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా ప్రభుత్వం మార్చిందన్నారు. భూసార పరీక్షలు నిర్వహించిన రైతులకు వాటికి సంబంధించిన పరీక్షకు పత్రాలను అందజేయటం జరుగుతుందన్నారు. ఈమెతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించండి

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం టౌన్, జులై 6 (వార్త):** జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ను జర్నలిస్టు సంఘాల నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ను కలెక్టర్ చాంబర్లో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జిల్లాలో ఏ సమస్యలు వచ్చినా సానుకూల దృక్పథంతో జర్నలిస్టులు పనిచేయాలని, తమ దృష్టికి ఏ సమస్య తీసుకొచ్చినా పరిష్కరిస్తానన్నారు. కలెక్టర్ను సత్కరించిన వారిలో ఏపిడబ్ల్యుజేఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.రమణ, నార రాష్ట్ర ఉపాధ్యక్షులు డోల శంకరరావు, జాప్ జిల్లా అధ్యక్షుడు జి. షన్ముఖరావు, ఐఎఫ్ డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి డోల అప్పన్న, జాతీయ కార్యవర్గ సభ్యులు తిత్తి ప్రవీణ్, జాప్ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు సూర్య నారాయణ, ఐఎఫ్ డబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డ కృష్ణ, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు డాక్టర్ గంజి ఎజ్రా, ఎస్.విజయ్కుమార్, జగదీష్, రవి, విజయ్, సాయి, జనార్ధన్, సింగుపురపు నాయుడు, ఆర్.వి.పట్నాయక్, భాసూరు సాయి, ఆకుల కృష్ణ, మణికంఠ, సీపాన రమేష్ తదితరులు ఉన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విద్యార్థులకు శానిటైజేషన్ కిట్లు అందజేత



**బూర్జ, జులై 6 (వార్త):** డొంకలపర్త గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు జడ్డు కృష్ణ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు సబ్బులు, శానిటేషన్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

**మందస, జులై 6 (వార్త):** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పలువురు తెలుగుదేశం నాయకులు అన్నారు. మందస మండలం బాలిగాం జంక్షన్ లో ఉన్న నరేష్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన అధ్యక్షతన మండల విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మొట్టమొదటిగా పెట్టిన ఐదు సంతకాలకు ధన్యవాదాలు తీర్మానించారు. ఎం.ఎల్.ఏ గౌతు శిరీష ఎన్నికల హామీలో భాగంగా ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని కల్పించాలనే మంచి ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం వంశధార నీరు టెక్కలి పట్నం వద్దకు చేరుకున్న సందర్భంగా



శిరీషమ్మ గారి కృషికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానించారు. నాయకులు కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడం గూర్చి తీర్మానించడం అయినది. 2014 నుండి 2019 మధ్యకాలంలో చేసిన అభివృద్ధి పనులు యొక్క పెండింగ్ బిల్లులు సత్వరమే చెల్లించాలని కోరుతూ తీర్మానించారు . కార్యక్రమంలో జికె నాయుడు, దాసరి తాతారావు, కొర్ల కన్నారావు, రట్టి లింగరాజు, తమిరి భాస్కరరావు, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య, ముదుమంచి నవీన్ కుమార్, ముంజేటి చంద్రశేఖర్, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, నియోజకవర్గ,మండల, గ్రామ కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణం తనిఖీ

**పలాస, జులై 6 (వార్త):** రైతులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన ఎరువులు ఇవ్వాలని ఏవో పోలారావ్ అన్నారు కాశీబుగ్గకు చెందిన తాళాసు గోవిందరావు ఎరువుల దుఖాణంను శనివారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులను సక్రమంగా ఉన్నాయా లేదా వరిశీలించారు. అనంతరం విత్తనాలు, ఎరువులు శాంపిల్స్ సేకరించి నాణ్యత కోసం తిరువతి ల్యాబ్ కు వంపిస్తున్నామని తెలిపారు, ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రంయించినట్లు తెలిస్తే కఠిన చర్యలుంటాయని వ్యాపారులకు హెచ్చరించారు. ఆయనతో పాటు వ్యవసాయ శాఖ ఎ.ఇ.వో చింతాడ శారద ఉన్నారు.

## నేడు పలాస మండలంలో విద్యుత్ బంద్

**పలాస, జులై 6 (వార్త):** పలాస విద్యుత్ శాఖ పరిధిలోని విద్యుత్ స్తంభాలు, వైర్లు వంటి పలు మరమ్మతుల కారణంగా ఆదివారం పలాస మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందని పలాస ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, 33కెవి/11కెవి బొడ్డపాడు సబ్ స్టేషన్ మైయింటినెన్సు నిమిత్తం బొడ్డపాడు, మామిడిపల్లి, మర్రిపాడు, మాకన్నపల్లి, నీలావతి, గురుదాసుపురం, మామిడిమెట్లు, రంగోయి, కొబ్బరిచెట్లూరు ప్రాంతాలలో విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

## టీడీపీ నేత సూరిబాబుకు పరామర్శ



**బూర్జ, జులై 6 (వార్త):** బూర్జ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బుల్లి సూరిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు కార్యకర్తలతో కలిసి సూరిబాబును పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బూర్జ మండల ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, జనసేన నాయకులు ఈశ్వరరావు, అప్పలరాజు, అసిరి నాయుడు, హేమ సుందరరావు, సాయి, బాలకృష్ణ, జగదీష్, మన్మధరావు తదితరులు ఉన్నారు.

## తీర ప్రాంతాల్లో రేషన్ పంపిణీ

**సంతబొమ్మాళి, జులై 6(వార్త):** మండలంలో తీర ప్రాంతమైన మరువాడ పంచాయతీలో శనివారం ఎండియు వాహనం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సరుకులను లబ్ధిదారులకు మరువాడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు అందించారు. చౌక దుకాణదారుడు చోడిపిల్లి లక్ష్మణరావు సుమారుగా 16 సంవత్సరాలు రేషన్ డిపో నడిపించగా, గత వైసిపి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలతో అనేక ఇబ్బందులు కలిగించడంతో రేషన్ డిపో కోల్పోయాడు. ఎట్టకేలకు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు లక్ష్మణరావుకు నియామక పత్రం అందించడంతో టిడిపి ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.






# ప్రతి సెంటుకు వంశధార నీరు

**పలాస, జులై 6 (వార్త):** వంశధార ఎడమ కాలువ ద్వారా పలాస నియోజకవర్గంలో శివారు ప్రాంతాలకు సాగునీరందిస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. శనివారం మండలంలోని మొదుగులవుట్టి గ్రామం వద్ద వంశధార కాలువ నుంచి నరఫరా అవుతున్న సాగునీటికి పూజలు చేశారు. అనంతరం వజ్జ బాబూరావు మాట్లాడుతూ పలాస ఎమ్మెల్యే శిరీషా ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఖరీఫ్ ప్రారంభం కాకముందే వంశధార నీరు శివారు భూములకు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి వని ఇచ్చిన నినాదానికి ఆమె కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్, వంశధార అధికారులతో మాట్లాడి శివారు భూములకు వంశధార నీరు తీసుకువచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క రోజు కూడా వంశధార నీరు శివారు భూములకు అందించ లేకపోయారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, టంకాల రవి శంకర్ గుప్తా, డొక్కరి శంకర్, దువ్వాడ హేంబాబు చౌదరి, జనసేన నాయకులు డాక్టర్ వి దుర్గారావు, బడ్డ నాగరాజు, సాసుమాన చంద్రమౌళి, దువ్వాద శ్రీహర్ష దువ్వాద సంతోష్ కుమార్, కొందె నర్సింహులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార పూడికి తీత పనుల పరిశీలన

**సంతబొమ్మాళి, జులై 6 (వార్త):** మండలంలో మర్రిపాడు పంచాయతీకి వచ్చే వంశధార 16ఆర్ ఛానల్ పూడికతీత పనులు టెక్కలి ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మండల మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతోంది. ఈ పనులను డీఈ శ్రీకాంత్, జేఈ భాస్కరరావు శనివారం పరిశీలించారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా 16 ఆర్ కాలువలో పూడికను తొలగిస్తున్నామన్నారు.



## నిబంధనలు పాటిస్తే.. ప్రాణం కాపాడుకోవచ్చు

**పలాస, జులై 6 (వార్త):** నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలను కాపాడుకోవచ్చునని పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి అన్నారు. శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పలాస మండల న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో పలాస ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్స్‌తో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని హెల్మెట్ ధరించడం వలన చాలా వరకు ప్రమాదం నుండి తప్పించుకోవచ్చన్నారు. ఆటో డ్రైవర్స్ రోడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్ రాజు, కోత రజనికుమార్, జి ప్రభాకర్, శ్యామ్, రవి, ఇంచార్జి సూపరింటెండెంట్ ఎస్‌వీ సంతోష్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్, కోర్ట్ కానిస్టేబుళ్లు నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**సారవకోట/జలుమూరు, జులై6 (వార్త):** వాహనాలు నడిపే ప్రతి యజమాని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జలుమూరు ఎస్సై బి.మధుసూదన్‌రావు అన్నారు. శనివారం చల్లవానిపేట జంక్షన్‌లో పలు వాహనాలను తనిఖీ చేశారు.

## జనసైనికుని కుటుంబానికి పరామర్శ

**జలుమూరు, జులై 6 (వార్త):** రామయ్యవలస గ్రామానికి చెందిన జనసైనికుడు గొద్దు మన్మధరావు కుటుంబ సభ్యుడు గొద్దు సత్యన్నారాయణ ఇటీవల మృతి చెందారు. నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి బలగ ప్రవీణ్ కుమార్ గొద్దు మన్మధరావును పరామర్శించారు. ఆయన వెంట జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి యోగ హరి, జనసైనికులు జితేంద్ర, వేణు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**సంతబొమ్మాళి, జులై6 (వార్త):** మరువాడ ఎంపీపీ స్కూల్, అంగన్వాడి కేంద్రంలో మరువాడ విద్య కమిటీ చైర్మన్ సూరాడ దాసరాజు శనివారం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి భోజన పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి సుచి కరమైన భోజనం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413